# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

మంగళవారం | 9 | జూన్ | 2026 | పేజీలు 12 | www.manamepaper.com




వివరాలు 2లో..

## 12వ వేజ్ బోర్డ్‌కు అడ్డంకిగా లేబర్ కోడ్

### ఈ నెలతో ముగుస్తున్న గత వేజ్బోర్డు కాలపరిమితి

### ఊసే లేని నెగోశేషన్ నూతన కమిటీ

### ఆందోళనలో దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులు

**నూతన లేబర్ కోడ్ అమలు కు, కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్న క్రమంలో, దేశం లోని బొగ్గు గని కార్మికులు ఎదురు చూస్తున్న 12వ వేజ్ బోర్డ్ అమలు ఆలస్యం కానుందనే వాదనలు కార్మిక సంఘాల నుండి వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల సిఐఎల్ లో జరిగిన అఫెక్స్ జాయింట్ కన్సల్టెంట్ కమిటీ సమావేశం లో, 12 వ జాతీయ బొగ్గు వేతన సంగం కమిటీ ఏర్పాటు అంశం పై కాకుండా నూతన నాలుగు లేబర్ కోడ్ అమలు విషయమై ప్రస్తావన వచ్చినట్టు,ఆ అంశంపై జాతీయ కార్మిక సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడం, సమావేశం వాయిదా పడినట్టు సమాచారం.**

**కాసిపేట, జూన్ 8 (మనం న్యూస్) :** కేంద్రం తీసుకువచ్చిన కొత్త కార్మిక చట్టాలలో జెబిసిసిఐ విధి, విధానలను పేర్కొనక పోవడం పై కమిటీ ఏర్పాటు విషయమై సందిగ్ధ పరిస్థితి నెలకొని ఉన్నట్టుగా నాయకులు తలుస్తున్నారు. దాంతో నూతన కార్మిక చట్టాల అమలును కార్మిక సంఘాలు మొదటి నుండి వ్యతిరేకిస్తున్న సందర్భంలో, ముందు లేబర్ కోడ్స్ అంశం తెలనిదే, కోల్ ఇండియా అధికారులతో, వేతనాల పెరుగుదల అంశం పై చర్చలు జరిపేందుకు ఏర్పాటు చేసె 12వ జెబిసిసిఐ కమిటీ పై, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశాలు కానరావడం లేదనే అభిప్రాయం నాయకుల నుండి వ్యక్తం అవుతున్నది. అయితే జెబిసిసి కమిటీ ఏర్పాటుకు ముందు ఒక సంప్రదింపుల కమిటీ ని ఏర్పాటు చేసే ఆలోచన లో కేంద్ర కార్మిక శాఖ ఉన్నట్టు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదే వాస్తవమైతే ఈ కమిటీలో ఇరవై శాతం కార్మికుల మద్దతు వున్న కార్మిక సంఘాలకు సంప్రదింపుల కమిటీ లో చేరే అవకాశం ఉంటుందని, 40 శాతం మద్దతు వున్న సంఘాలకు ఒక్కో సంఘం నుండి ఇద్దరేసి సభ్యులకు..



## ప్రత్యేక సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

2లో..

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ,డివిజన్,వార్డు సభలలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31, 32 డివిజన్లకు సంబంధించి లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన డివిజన్ సభకు డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, 31వ డివిజన్ కార్పొరేటర్ సంపత్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు.**

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల అర్బన్,జూన్ 8 (మనం న్యూస్) : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ,డివిజన్,వార్డు సభలు నిర్వహించి, పారిశుధ్యం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, అరైవ్- అలైవ్, ఇందిరమ్మ ఇండ్లు, సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వేరువేరుగా సేకరించి నిర్వీర్యం చేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని, వర్షం వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు..

## మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం

మహిళల భద్రతే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు పెద్దపల్లి డిసిపి బి రామ్‌రెడ్డి. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం రామగుండం-ఎన్‌టిపిసి టౌన్ షిప్ లోని కాకతీయ హాల్‌లో ఎన్‌టిపిసి పోలీసుల ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణ చర్యలు, డి-అడిక్షన్ కేంద్రాలను ఎలా సంప్రదించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. గోదావరిఖని, జూన్ 08 (మనం న్యూస్)



2లో..

# 12వ వేజ్ బోర్డ్‌కు అడ్డంకిగా లేబర్ కోడ్

మొదటి పేజీ తరువాయి

51 శాతం అంతకంటే ఎక్కువ కార్మికుల మద్దతు వున్న యూనియన్ లకు నెగోషేషన్ సంఘం గా గుర్తింపు ఉంటుంది. ఆ కార్మిక సంగం మాత్రమే పూర్తి స్థాయి వేతన చర్చల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని, అయితే కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గనుల్లో గత వెజ్బోర్డ్ లో 2. 50 లక్షలకు పైబడి కార్మికులు ఉండగా, ప్రస్తుతం 2.20 లక్షల కంటే తక్కువ గా కార్మికులున్న నేపథ్యంలో మెజార్టీ కార్మిక సంగాలు సంప్రదింపుల కమిటీ లో చోటు దక్కించుకోలేక పోతాయని అంటున్నారు. యిన్ని చిక్కుముడుల తో కూడుకుని వున్న, 12వ వేజ్బోర్డ్ కమిటీ ఏర్పాటు అంశం అపుడే తేలేలా లేదని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ పై పట్టు వీడక పోవడం, అదే రీతిన కార్మిక సంఘాలు సైతం మొండిగా ఉండడం తో, ఈ జూలై ఒకటి నుండి అమలు కావాల్సిన కొత్త వేతనాల కమిటీ నియామకం ఎప్పటికి తేలేనో.... అని కార్మికులు అంటున్నారు. ఈ సందర్భం లోనే దేశ బొగ్గు గని కార్మిక సమస్యలు, లేబర్ కొడ్స్ రద్దు, వేతన కమిటి ఏర్పాటు, తదితర అంశాలపై దేశ వ్యాప్త ఆందోళన, అవసరమైతే సమ్మె చేపట్టెందుకు, కార్మిక సంఘాలన్నీ ఒకతాటి పైకి రానునున్నాయని నాయకులు పేర్కొనడం గమనార్హం.

# ఫర్టిలైజర్ షాప్‌లో అమ్మకాలు నిలిపివేత



కాసిపేట, జూన్ 8(మనంన్యూస్)కాసిపేట మండల కేంద్రం లోని సహస్ర ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాప్ లో తాత్కాలికంగా అమ్మకాలు నిలిపివేతకు సోమవారం అదేశాలిచ్చినట్టు మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ తెలియచేశారు. షాప్ యజమాని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకు యూరియా అమ్మకాలు చెసినట్టు వచ్చిన అభియోగాలపై విచారణ చెపట్టినట్టు స్పష్టం చేశారు. రైతులు, యాజమాని వాగుములాం రికార్డ్ చేసుకున్నామని, అమ్మకాలు, రసీదు, తదితర రికార్ధులను పరిశీలించామన్నారు. విచారణ లో లభించిన ప్రాథమిక అదారాల మేరకు, తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా దుకాణం లో ఎలాంటి అమ్మకాలను చేయరాదనీ యజమానికి ఆదేశాలిచ్చినట్టు వివరించారు. తదుపరి చర్యల నిమిత్తం, చేపట్టిన విచారణ నివేదిక ను పై అధికారులకు అందించనున్నట్టు ఏఓ అన్నారు.

# జాగిలాలతో మత్తు పదార్థాల సోదాలు

జైపూర్, జూన్ 8 (మనం న్యూస్): జైపూర్ మండలం నర్వ, రసూల్‌పల్లి గ్రామాల్లో సోమవారం పోలీసులు గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణకై ముమ్మర తనిఖీలు చేపట్టారు. స్థానిక ఎస్సై భూమేష్ తన సిబ్బందితో కలిసి గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, టీ కొట్టులు, పలు అనుమానాస్పద ప్రాంతాల్లో ఆకస్మిక సోదాలు నిర్వహించారు.మత్తుపదార్థాల ఆనవాళ్లను పక్కాగా గుర్తించేందుకు, తనిఖీలు అత్యంత సమగ్రంగా, లోతుగా సాగేలా చూడటానికి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ (జాగిలాల బృందం) ను రంగంలోకి దించారు. శిక్షణ పొందిన ఈ జాగిలాల సహాయంతో ప్రతి సందు, గొందును క్షుణ్ణంగా పరిశీలించారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు మహమ్మారిని ఉపేక్షించేది లేదని, ఎవరైనా గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ హెచ్చరించారు.



# ప్రత్యేక సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

మొదటి పేజీ తరువాయి

బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాల అందజేత, స్వీకరణ, చనిపోయిన, డబుల్, షిఫ్టెడ్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్- అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదు- పాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, గత సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహార పథకం కూడా అందించడం జరుగుతుందని, జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసిల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ద్వారా అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికల సంరక్షణ కొరకు షీ టీం సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని



తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, తెలిసిన వాళ్ళు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించినట్లు సమాచారం ఇస్తే వారిని డి-అడిక్షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే 100 నెంబర్ కు డయల్ చేసి వెంటనే సమాచారం అందించడం ద్వారా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ మాట్లాడుతూ మంచిర్యాల శుభ్రత- ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత నినాదంతో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వీధి దీపాలు, రోడ్ల మరమ్మత్తులు, త్రాగునీటి సదుపాయం, మురుగు కాలువల నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజాపాలన ద్వారా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, ఎలాంటి అవినీతి, దళారీ వ్యవస్థకు అవకాశం లేకుండా పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల సంబంధిత ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి



ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపి బి రామ్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్, డిప్యూటి మేయర్, గోదావరిఖని ఏసిపి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... వాతావరణ మార్పుల ప్రభావంతో తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, బలహీన నిర్మాణాలు భారీ వర్షాల సమయంలో ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కాలనీ నాయకులు తమ ప్రాంతాల్లో ప్రమాదకర భవనాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. పిల్లల్లో సెల్‌ఫోన్ వినియోగం పెరగడం, సామాజిక మాధ్యమాల ప్రభావం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు ఆందోళనకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలపై పర్యవేక్షణ పెంచడంతో పాటు వారి మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిశీలించాలని సూచించారు. డిసిపి మాట్లాడుతూ... మహిళల భద్రతే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. మైనర్ బాలికలు మోసపూరిత సంబంధాల బారినపడి ఇళ్ల నుంచి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలను అరికట్టేందుకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు, మహిళలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తేనే మహిళలపై జరిగే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో సురక్షిత వాతావరణం కల్పించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ కృష్ణకుమార్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ఇంద్రసేనారెడ్డి, ఆఫ్జాలుద్దీన్, ఎన్‌టిపిసి ఎస్ఐలు ఉదయ్‌కిరణ్, లచ్చన్న, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల,జూన్ 8 (మనం ప్రతినిధి) : ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు జాగిలాలతో పోలీసుల విస్తృత తనిఖీలు




మంథని జూన్8(మనం న్యూస్) మంథని పట్టణంలో సోమవారం మంథని ఎస్సై దేగ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకై పోలీస్ జాగిలాలతో ముమ్మర తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని బస్టాండ్, విద్యాసంస్థలు, కిరాణా షాపులు టీ కొట్టులు పాన్ షాపులు పలు అనుమానస్పద ప్రాంతాల్లో ఆకస్మిక సోదరులు నిర్వహించారు. మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు తనిఖీలు అత్యంత సమగ్రంగా సాగేలా చూడటానికి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దించారు. మాదక ద్రవ్యాల నిల్వలు విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి లేదా ఇతర నిషేధిత పదార్థాల విక్రయాలు వినియోగంపై సమాచారం పోలీసులకు వెంటనే తెలుపాలని ఆయన సూచించారు.ఎవరైనా మత్తు పదార్థాలు, గంజాయిని విక్రయించిన,రవాణా చేసిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

# జల సంరక్షణ ప్రతి పౌరుని సామాజిక బాధ్యత



తాండూర్ జూన్ 8 (మనం న్యూస్) : ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తాండూరు మండలంలోని నర్సాపూర్ మరియు మాదారం గ్రామపంచాయతీలలో సోమవారం ప్రత్యేక గ్రామసభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ గ్రామసభలలో గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు నీటి సంరక్షణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యూ యం) నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించి, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నివారణ చర్యలు, పారిశుధ్య కార్యక్రమాల ప్రాధాన్యత గురించి వివరించారు. అలాగే జల సంరక్షణ -- మన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలియజేశారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.నీటి ప్రతి బొట్టు భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపద , పరిశుభ్రమైన గ్రామం – – ఆరోగ్యకరమైన జీవనం , ప్రజల సహకారమే గ్రామాభివృద్ధికి పునాది" అనే సందేశాలను గ్రామ ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మడవి పర్వత్ రావు, ఉపసర్పంచ్ పర్వత్ రావు, మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణపల్లి లక్ష్మణ్, ఉపసర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, తాండూరు మండల ఎంపీడీవో శ్రీనివాస్, మాదారం ఎస్ఐ సౌజన్య, ఆర్డబ్ల్యూఎస్ అధికారి మనోహర్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, బానేష్, శంకర్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పై టార్పాలిన్ కవర్ తప్పనిసరి




సుల్తానాబాద్, జూన్ 08 (మనం న్యూస్) : పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ ట్రాఫిక్ పాయింట్ వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సిరికొండ అనిల్ ఇసుక లోడుతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఇసుక లోడ్లను టార్పాలిన్ కవర్లతో కప్పకుండా తీసుకెళ్లడం వల్ల ఇసుక రేణువులు గాలిలో ఎగిరి వెనుక వస్తున్న వాహనదారుల కళ్లలో పడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. ఇకపై ఇసుక రవాణా చేసే ప్రతి ట్రాక్టర్ తప్పనిసరిగా టార్పాలిన్ కవర్‌తో లోడును పూర్తిగా కప్పి తీసుకెళ్లాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల ఫోటోలను నాన్-కాంటాక్ట్ విధానంలో నమోదు చేసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పంపించి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# అక్రమ లేఅవుట్, మట్టి లారీలపై ప్రజావాణిలో ఫిర్యాదు



జైపూర్, జూన్ 8 (మనం న్యూస్): జైపూర్ మండలం ఇందారంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ లేఅవుట్ వ్యవహారం, మితిమీరిన వేగంతో నడుస్తున్న మట్టి లారీలపై చెన్నూరు నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నాయకుడు రేగుంట రాకేష్ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయనకు ఒక వినతిపత్రం అందజేశారు. స్థానిక గ్రామ శివారులోని సర్వే నంబరు 50లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్ ఏర్పాటు చేశారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఓసీపీ నుంచి వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి మట్టిని తరలిస్తున్న లారీలు టార్పాలిన్ కవర్లు లేకుండా, మితిమీరిన లోడ్‌తో అతివేగంగా ప్రయాణిస్తూ ఇబ్బందులు సృష్టిస్తున్నాయని వివరించారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించారు. శ్రీరాంపూర్ జీఎంతో ఫోన్‌లో మాట్లాడటంతో పాటు, అక్రమ లేఅవుట్‌పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వర్మని నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో గ్రామసభ

మంథని జూన్08 (మనంన్యూస్) : ఖానాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామసభలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ,వ్యవసాయ, ఆరోగ్య శాఖల అధికారులు,మంథని ఎస్ఐ,గ్రామప్రజలు పాల్గొన్నారు.ఈ సభలో గ్రామాభివృద్ధి, వ్యవసాయ రంగ అభివృద్ధి,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు.సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించారు.గ్రామ ప్రజల నుండి అధికారులు సూచనలు, సలహాలను స్వీకరించారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సభలో నిర్ణయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.



## గ్రామాల్లో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలు



జైపూర్, జూన్ 8 (మనం న్యూస్): జైపూర్ మండలంలోని కుందారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివ్వారం గ్రామ పంచాయతీల్లో సోమవారం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక గ్రామసభలను సోమవారం మండల అధికారులు నిర్వహించారు.స్థానిక సర్పంచుల అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో ఓటర్ల జాబితా సవరణ , వర్షాకాల ముందస్తు జాగ్రత్తలు, పంటల వైవిధ్యీకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యు ఎం-2026)లో భాగంగా తడి, పొడి చెత్తను వేరు చేసి కంపోస్ట్ తయారు చేయాలని అధికారులు సూచించారు. జల సంరక్షణ, మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్, ఎంపీడీవో జి. సత్యనారాయణ, ఏపీఓ బాలయ్య , డిప్యూటీ తాసిల్దార్ సంతోష్ కుమార్ , ఎంపీఓ శ్రీపతి బాపురావు ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఒడిలో అరణ్య దర్శిని




జైపూర్, జూన్ 8 (మనం న్యూస్): జైపూర్ మండల అడవి ప్రాంతంలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 'అరణ్యదర్శిని' కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న పర్యావరణ అవగాహన ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఇందులో భాగంగా అధికారులు, సిబ్బంది తెల్లవారుజాము నుంచే సుమారు నాలుగు గంటల పాటు కాలినడకన అడవిలో తిరుగుతూ, కొండ ప్రాంతంలో సుదీర్ఘ ప్రయాణం చేశారు. ప్రకృతి ఒడిలో సాగిన ఈ ప్రయాణంలో వివిధ వృక్షజాతులు, పక్షులను పరిశీలిస్తూ పర్యావరణంపై అవగాహన పెంచుకున్నారు.ఈ సందర్భంగా టీజీ ఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో లభించే స్వచ్ఛమైన ప్రాణవాయువుతో కూడిన వాతావరణంలో రోజులో కొద్దిసేపు ధ్యానం చేసినట్లయితే మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక రుగ్మతలు తొలగిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్లు గోగు సురేష్ కుమార్, జలపతి, లక్ష్మణ్, ఫీల్డ్ సూపర్వైజర్లు, వాచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ల విడుదల

కాసిపేట, జూన్ 8(మనంన్యూస్)మందమర్రి ఏరియా కాసిపేట 1వ గని పై సోమవారం ఏఐసిడబ్ల్యూఎఫ్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు సంబంధించిన వాల్ పోస్టర్ లను సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి మాట్లాడుతూ, గోదావరిఖని లో ఈ 13,14 రెండు రోజులు సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలియ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల తో బొగ్గు పరిశ్రమ మెల్లమెల్లగా ప్రయివేట్ వారి చేతుల్లోకి మారనుందని అన్నారు.కొత్త లేబర్ కోడ్స్ లను అడ్డుపెట్టుకుని వేజబోర్డ్ ను ఆలస్యం చేయనుందని అన్నారు. కార్మిక హక్కుల కోసం, భవిష్యత్ పోరాటాలు, సంఘం అభివృద్ధి తదితర అంశాలపై సమావేశం లో చర్చించడం జరుగుతుందని, ఈ సమావేశాల్లో నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలిపిచ్చారు. ఈ కార్యక్రమం లో ఫిట్ కార్యదర్శి నాగవెల్లి శ్రీధర్, నాయకులు దెబ్బటి శ్రీనివాస్, సత్యనారాయణ, అజయ్, లవన్ కుమార్, శ్రావణ్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




## ఎస్ఐఆర్‌ను పారదర్శకంగా నిర్వహించాలి



దండేపల్లి జూన్ 8 (మనం న్యూస్) : ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని ఆర్డీవో కార్యాలయ నిర్వహణ అధికారి శ్రీహరి బిఎల్ఓ లకు సూచించారు. సోమవారం ముత్యంపేటలో వీఎల్వోలు బిఎల్‌వి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు..బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నామని అన్నారు.ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫి కేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించేలా చూస్తున్నామని అన్నారు.బూత్ లెవల్ అధికా రులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధ్రువీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హత ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేగా విధంగా చూస్తామన్నారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్‌స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో.. తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, శిక్షణ అధికారులు, బిఎల్వోలు, బిఎల్ఎలు పాల్గొన్నారు.

## కాచారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ



మేడిపల్లి, జూన్ 8: ప్రజల అవసరాలు, గ్రామాభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే లక్ష్యంతో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామంలో సోమవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి నేరుగా సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. గ్రామంలో తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర మౌలిక వసతులకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రజల అవసరాలు, సూచనల ఆధారంగానే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ గ్రామసభలో ఎంపీడీఓ అంజుమ్, ఆర్ఐ మంగే నాయక్, జేఎల్ఎం రాజేందర్, గ్రామ కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో సీడ్ టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీలు



బుగ్గారం, జూన్8( మనం న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని విత్తన డీలర్ల షాపులను మండల టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీ చేయడం జరిగింది. పత్తి విత్తనాలు బిటీ-××× మరియు హెచ్టి విత్తనాలు అమ్మినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. విత్తన స్టాకు, బిల్లు బుక్స్, స్టాక్ రెజిస్టర్స్ తనిఖీ చేశారు. బుగ్గారం మండలం లోని ఏ గ్రామం లో అయినా లైసెన్స్ లేకుండా విత్తనాలు, అమ్మిన వారిపై 420 కేసు పెట్టడం జరుగుతుందని పోలీస్ శాఖ హెచ్చరించారు. అలాగే నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని,రైతులకు ఎల్లప్పుడూ నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, రైతులకు రశీదులు తప్పకుండా ఇవ్వాలని విత్తన డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ , మండల వ్యవసాయ అధికారిని అక్షిత పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీ పలు వార్డుల్లో వార్డు సభల నిర్వహణ



మంథని జూన్08 (మనంన్యూస్) మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12, 13వ వార్డుల వార్డు సభను మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త,సానిటరీ చెత్త,ప్రత్యేక జాగ్రత్త చెత్తలను వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని అవగాహన కల్పించారు.అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం,భవిష్యత్తు తరాల కోసం సురక్షితమైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం, త్రాగునీటి సంరక్షణ, రోడ్లు,వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని,వారి నుంచి వినతిపత్రాలు, దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య,వేముల లక్ష్మి,తహశీల్దార్ అరిఫొద్దిన్, ఎంఎల్హెచ్‌పిశ్రీవాణి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వ్యవసాయ అధికారిని సన్మానించిన రైతులు



మంథని,జూన్8(మనం న్యూస్) మంథని మండలం గుంజపడుగు గ్రామంలో అగ్రికల్చర్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లుతున్న శివకుమార్ ను గ్రామ రైతులు సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగావ్యవసాయ అధికారిగా రైతులకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు.శివకుమార్ రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో సలహాలు సూచనలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతులకు చేరే విధంగా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రైతులు ఊదరి లచ్చయ్య, రేగళ్ల రామన్న, విజయ్,రాజేందర్, రమేష్,రవీందర్, శేఖర్,తిరుపతి, ఓదెలు,బానయ్య, రాజు,మల్లేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎల్లంకి వంశీధర్

మంథని,జూన్8(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గము 2026-2028 సంవత్సరానికి గాను మంథని పట్టణానికి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్ ను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్-చైర్మన్ గా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని ఎల్లంకి వంశీధర్ కు ఆయన అందజేశారు.ఈ రెండు సంవత్సరాల కాల పరిమితిలో మహాసభ అభివృద్ధికి,సంఘ అభ్యున్నతికి సంపూర్ణ సహాయ,సహకారాలు అందించి,ఆర్యవైశ్య జాతి ఆర్థిక,సామాజిక, రాజకీయ వైభవమునకు, మహాసభ సభ్యత్వమును పెంపొందించుటకు కృషి చేయాలని సూచించారు.తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణకు వంశీధర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు కొమురవెల్లి విజయకుమార్, నటరాజ్ లు పాల్గొన్నారు.



## సింగరేణి ఉచిత వైద్య శిబిరం



జైపూర్, జూన్ 8 (మనం న్యూస్): జైపూర్: మండలంలోని టేకుమట్ల పంచాయతీ కార్యాలయంలో సోమవారం సింగరేణి యాజమాన్యం ఎస్‌టీపీపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టీపీపీ ఈడీ సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ.. సింగరేణి ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవచ్చని, తద్వారా ముందస్తు వ్యాధి నివారణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న డాక్టర్ జానకి మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన మహిళలు, వృద్ధులు, రోగులు మొత్తం 41 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖనిలో చేపలకు భలే గిరాకీ



గోదావరిఖని, జూన్ 08 (మనం న్యూస్): మృగశిర కార్తె అనేది హిందూ జ్యోతిష్య, వ్యవసాయ పంచాంగాల ప్రకారం సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని సూచిస్తుంది. సాధారణంగా ఇది ఎండల తీవ్రతను తగ్గించి, వర్షాలు ప్రారంభమయ్యే కాలమని, ఈ మృగశిర కార్తెలో ముక్క లేనిదే ముద్ద దిగదు" అనేది తెలుగు రాష్ట్రాల్లో నానుడిగా వస్తున్న సామెత. ఈ మృగశిర కార్తె ప్రవేశించే రోజున ప్రజలు తప్పనిసరిగా చేపలు, ఎండు చేపలు తినడం ఆనవాయితీగా వస్తుంది. ఆరోగ్యపరంగా ఇది శరీరానికి చలువ చేస్తుందని నమ్ముతారని చేపల వ్యాపారులు చెబుతున్నారు.

## మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి



జమ్మికుంట, జూన్ 8 (మనం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనలు, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, 2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద సీట్ల కేటాయింపును నిలిపివేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ, ప్రభుత్వం కల్పించాల్సిన పుస్తకాలు, బ్యాగులు తదితర సౌకర్యాలు అందించకుండా వారి తల్లిదండ్రుల నుంచే డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఏడాది నవంబర్ 4న పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు యాజమాన్య వేధింపుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సామాజిక సంక్షేమ, బాలల సంక్షేమ శాఖ అధికారులు విచారణ నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక బాలికపై పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోలేదని నాగరాజు ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వెంటనే విచారణ చేపట్టి పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద కొత్త సీట్ల కేటాయింపును నిలిపివేయాలని కలెక్టర్‌ను కోరారు.

## రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



కోరుట్ల జూన్ 8 (మనం న్యూస్) : జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, కేత్ బచావో అభియాన్ కార్యక్రమం పంట పొలాల సంరక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వడ్డేపల్లి భాస్కర్ మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ముఖ్యాశీగా వరి కొయ్యకళ్లకు నిప్పు పెట్టకూడదని, అలాంటి చర్యల వల్ల నేల సారవంతశీ దెబ్బతినడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 27 ప్రకారం ఈ సూచనలను అతిక్రమించే రైతులపై గ్రామ పంచాయితీలు జరిమానాలు విధించే చర్యలు తీసుకుంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పొలాల్లో వరి కొయ్యలు కాల్చకూడదని తీర్మానం చేశారు. అలాగే ఈ వానాకాలం లో రైతులు తప్పకుండా సన్నారకాలను సాగు చేయాలని సూచించారు. ఎలినినో ప్రభావం వలన వర్షాలు తక్కువ కురుస్తాయని వరి సాగుకు సరిపడా నీటి సౌకర్యం ఉండకపోవచ్చు కాబట్టి రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గుచూపాలని తెలిపారు. . ఈ కార్యక్రమం లో సర్పంచ్ సరికల్ల లతికా, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగమణి, కోరుట్ల సిఐ బి సురేష్ బాబు కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య, కోరుట్ల ఎస్సై చిరంజీవి, ఉప సర్పంచ్ జానా వెంకటేష్, ఎంపీఓ ఏఈవో పమీన గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

వెల్గటూర్,జూన్ 8 (మనం న్యూస్): ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన నిధుల దుర్వినియోగం,అవకతవకల పై సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు గుల్లకోట గ్రామస్తులు అమరగొండ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల విత్ డ్రా పారదర్శక విధానంలో లేదని, సర్పంచ్ మల్లేష్ సతీమణి ని కాంట్రాక్టర్ గా చూపుతూ నిధులు విడుదల చేయడం గత కార్యదర్శి సతీమణి పేరు మీద కూడా నిధులు విత్ డ్రా చేయడం లో మతలబు ఏమిటని వారు ప్రశ్నించారు.స్థానిక ఎన్నికలలో కూడా ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించి గెలుపొందారని ఆరోపించారు.పంచాయతీ నిధుల వినియోగం ,విత్ డ్రా ల పై సమగ్ర విచారణ జరపాలని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సర్పంచ్ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## శ్రీ కోటిలింగేశ్వరా స్వామిని దర్శించుకున్న టీపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

మల్లాపూర్ జూన్, 08, (మనం న్యూస్ ) మృగాశిరకార్తె సందర్భంగా మొగిలిపేట్ లోని తన స్వాగ్రములో సోమవారం రోజున శ్రీ కోటి లింగేశ్వరా స్వామి వారిని దర్శించుకొని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూనగోవర్ధన్, కాంగ్రెస్ కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,ఆలయ కమిటీ ఛైర్మెన్ సామ రవీందర్, మాజీ ఛైర్మెన్ చిట్యాల శ్రీధర్ మరియు మాజీ ఉప సర్పంచ్ ఎనడ్ల రాములు,ఆలయ కమిటీ సభ్యులు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు



జమ్మికుంట, జూన్ 8 (మనం న్యూస్): జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం అప్రెంటిస్ షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏ ఈ డి పి) నూతన కోర్సులు వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ తెలపారు. జమ్మికుంట పట్టణంలో సోమవారం అడ్మీషన్ల కోసం ప్రచారం చేశారు. పట్టణంలో జరుగుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక వార్డు సమావేశాలకు ప్రిన్సిపాల్ తో పాటు, కళాశాల అధ్యాపక బృందం హాజరయ్యారు. ఈ విద్యాసంవత్సరం అడ్మీషన్ల వాల్ పోస్టర్లు, నూతన కోర్సు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... కళాశాలలో అడ్మీషన్లు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఏఈడిపి నూతన కోర్సు ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైందన్నారు . ఈ కోర్సులో చేరిన విద్యార్థులకు మెరుగైనా ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. ఫైనల్ ఇయర్ లో అప్రెంటిస్ షిప్ ఉంటుందని, అప్రెంటిస్ సమయంలో ప్రతి నెల 8 వేల రూపాయల స్టైపెండ్ వస్తుందన్నారు. అప్రెంటిస్ షిప్ రాష్ట్రంలో ఎక్కడ చేసిన స్టైపెండ్ వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులకు కళాశాలలో ఉచితంగా అడ్మీషన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరి కళాశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ బచ్చు మాధవి, 7వ వార్డు కౌన్సిలర్ ఎండీ ఫిరోజ్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, అకాడమిక్ కో – ఆర్డినేటర్ డా.కే. రాజేంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.కే. గణేష్, డా. శామల, డా. మాధవి, కె. ఉమాకిరణ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా పలు కీలక రికార్డులు తనిఖీ



గోదావరిఖని, జూన్ 08 (మనం న్యూస్): సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా పొందిన హక్కును వినియోగించుకొని సామాజిక కార్యకర్త పెద్దపల్లి జిల్లా డిఈఓ కార్యాలయంలో జిల్లాలోని, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన పలు కీలక రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూరుగు వంశీకృష్ణ, ఉదయ్, ఎండి నిజాం మాట్లాడుతూ.... జిల్లాలోని పలు పాఠశాలల అనుమతులు, గుర్తింపులు, నిర్వహణ విధానాలు, నిబంధనల అమలు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల అనుమతులు, భవన భద్రతా ధృవపత్రాలు, శానిటేషన్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలు, విద్యార్థుల నమోదు వివరాలు వంటి అంశాలలో అనేక సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయా? సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా? లేదా అనే విషయాలపై పూర్తి సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా రంగంలో ఏలాంటి అక్రమాలు, అవకతవకలు, నిర్లక్ష్యం జరిగినా వాటిని ప్రజల ముందుకు తీసుకువచ్చి బాధ్యులపై చర్యలు తీసుకునేలా పోరాడతామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందేనని, విద్యా రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బూరుగు వంశీకృష్ణ, ఉదయ్, ఎండి నిజాం తదితరులు పాల్గొన్నారు.

### శక్తివంతమైన ఆయుధం ఆర్‌టిఐ చట్టం

సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ యాక్ట్) ప్రతి పౌరునికి ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే శక్తివంతమైన ఆయుధం అని సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ఒక ముఖ్యమైన సాధనమని, ప్రజలు తమ హక్కులను తెలుసుకొని అవసరమైన సమాచారాన్ని ఆర్‌టిఐ ద్వారా పొందాలని, ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని బూరుగు వంశీకృష్ణ పేర్కొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు

మంచిర్యాల అర్బన్, జూన్ 8 (మనం న్యూస్) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని 39వ డివిజన్లో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా స్థానిక కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ అధ్యక్షతన,వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఘన పదార్థ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాధులు,డ్రైనేజ్ సమస్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రభుత్వ పథకాలు,రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, గంజాయి తదితర అంశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇవ్వడం,డివిజన్ లో మూడు కొత్త ట్రాన్స్ పార్మర్స్ ప్రారంభించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావు, కరెంటు డిపార్ట్మెంట్ డిఈ వేణుగోపాల్, ఏఈ శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షురాలు సరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆర్పీ లు కృష్ణవేణి, షరీఫా, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డు మా గ్రామ పంచాయతీ పరిధిలో వద్దు



ధర్మపురి జూన్ 8 మనం న్యూస్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భూమిని ధర్మపురి మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ స్థలాని కేటాయించడంపై ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని సోమవారం రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ నలమాస్ పుష్పలత వైకుంఠం ఆధ్వర్యంలో సుమారు 500 మంది తో జగిత్యాల జిల్లా కేంద్రంలోని సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు అనంతరం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుష్పలత వైకుంఠం మాట్లాడుతూ గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా మరియు ఈ డంపింగ్ యార్డ్ కు కేటాయించిన స్థలం పక్కనే పురాతన దేవాలయాలు ఉన్నాయని ఈ స్థలంపై అధికారులు పురాణా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలలో పోషకాహార పంపిణీ



రాయికల్, జూన్ 8(మనం న్యూస్) : రాయికల్ మండలం కట్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలలో సోమవారం రోజున వేసవి సెలవుల ఈ నెల 15 వరకు పొడిగించిన సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు,3 నుండి 6 సంవత్సరాల పిల్లల బరువులు ,ఎత్తులు నమోదు చేసుకొని,తల్లులకు అవగాహన కలిగించి వారికి సరుకులు బియ్యము, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతం ప్లస్, మురుకులు ఇంటికి ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడి టీచర్లు సంధ్యారాణి, నాగరత్న ,రాధ పాల్గొన్నారు

## వార్డుల సమస్యల పరిష్కారానికి దృష్టి సారిస్తున్నాం



జమ్మికుంట, జూన్ 8 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డ్ సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు. సోమవారం 5, 7, 17, 18, 22, 25, 27 మరియు 30వ వార్డుల్లో నిర్వహించిన వార్డ్ సభల్లో వారు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే జల్ సంచయ్ -- జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వార్డుల్లో డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు, రుతుపవనాల సన్నద్ధత, తాగునీటి సరఫరా నిర్వహణ, నీటి నిల్వల నివారణ, పారిశుద్ధ్య చర్యలు, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు మరియు నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీనివాస్, ఐ. రమేష్‌తో పాటు కౌన్సిలర్లు యాట్ల సునీత అశోక్, ఫిరోజ్, బత్తుల లక్ష్మణ్, కుతాడి తిరుపతి, శీలం శ్రీనివాస్, చందా రాజు, వార్డు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మంచిర్యాల అర్బన్, జూన్ 8 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సినిమావాడ) 2006-07వ బ్యాచ్ కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. అప్పటి గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత మంచిర్యాల ఎంఈవో, అప్పటి ప్రధానోపధ్యాయురాలు మాళవిక, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సత్తయ్య, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీలేఖ, సుజాత, సుమలత, సువర్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అధైర్య పడొద్దు.. బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



ధర్మపురి జూన్ 8 మనం న్యూస్ : మండల కేంద్రంలోని ధర్మపురి మాజీ శాసనసభ్యులు కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు కార్యకర్తలు ఆధ్వర్యంలో గుర్తించి ప్రోత్సహిస్తామని తెలిపారు ధర్మపురి నియోజకవర్గంలో కొందరు పోలీసులు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నారని జగిత్యాల మాజీ శాసనసభ్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచిందని ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులు పెడుతుందని సూచించారుఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి మూల విజయ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఓరగంటి రమణారావు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాధవరావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఈ నెల 11న నిర్వహించనున్న రైతు సమ్మేళనంను విజయవంతం చేయండి...



జమ్మికుంట, జూన్ 8 (మనం న్యూస్): రైతాంగానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయం కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 11న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు . జమ్మికుంటలో స్థానిక బిజెపి నేతలతో రైతు సమ్మేళన ప్రోగ్రాం కు సంబంధించి సన్నాక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గంగడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (నాచురల్ ఫార్మింగ్ ) వైపు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్ని కాపాడుకుంటూ, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జమ్మికుంటలో జరిగే రైతు సమ్మేళన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి, హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, తుర్పాటి రాజు, కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్, ఓజ్జా శ్రీనివాస్, పుప్పాల రఘు, కైలాసకోటి గణేష్, ప్రశాంత్, ఆడువాల శ్రీధర్, కౌన్సిలర్లు కొలకాని రాజకుమారి, తుర్పాటి చందన-శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం వెంటనే తరలించాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల , జూన్ -08(మనం ప్రతినిధి ):కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత తరలించారో ఆరా తీశారు. ఈ సందర్భంగా వర్షానికి ధాన్యం తడువగా, జిల్లా కలెక్టర్ తేమ యంత్రంతో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తో వెంటనే మాట్లాడి.. లారీలు సమకూర్చాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోళ్లలో వేగం పెంచాలని, వెంట వెంటనే ధాన్యం తరలించాలని సూచించారు. కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు పంపాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం నిలువలకు అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలను మరోసారి పెంచి సామాన్యుడుపై భారం వేస్తున్న మోదీ ప్రభుత్వం




చిగురుమామిడి, జూన్ 8 (మనం న్యూస్) : సామాన్యుల నడ్డి విరిచేలా పదేపదే ధరలు పెంచుతూ మోదీ ప్రభుత్వం మోసం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్యతో కలిసి దేవేందర్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేద ప్రజల నడ్డివిరిచేల వ్యవహరిస్తూ,ధనిక మిత్రుల ఖజానాను నింపడమే లక్ష్యంగా మోదీ ఫార్ములా పనిచేస్తుందని ఆరోపించారు.సామాన్య ప్రజల బాగోగులు ప్రభుత్వానికి పట్టడం లేదని,ద్రవ్యోల్బణంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఇప్పటికే నిత్యవసర సరుకులు పెంపుతో కుదేలవుతున్న సామాన్యుడు,మరోసారి బెంబేలెత్తిపోతున్నరన్నారు.వెంటనే పెంచిన గ్యాస్,పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరను తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఉంటుందని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య,వార్డు సభ్యుడు కొంకట బిక్షపతి,విజయ్,తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళుతున్న అధికారులను సన్మానించిన జిఎం

గోదావరిఖని, జూన్ 08 (మనం న్యూస్): రామగుండం వన్ ఏరియా ఇంజనీర్గా విధులు నిర్వహించిన రామ్మోహన్ రావు బదిలీపై మెయిన్ వర్క్ షాప్ కొత్తగూడెం, జిడికే 11 ఏ ఇంక్లైన్ మేనేజర్ మల్లేష్ వకీల్ పల్లి గనికి వెళుతున్న సందర్బంగా రామగుండం వన్ జిఎం కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం వన్ జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని రామ్మోహన్ రావుని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్బంగా జిఎం మాట్లాడుతూ... రామ్మోహన్ రావు రామగుండం వన్ ఏరియా ఇంజనీర్గా అందించిన సేవలను కొనియాడారు. వారి నిబద్ధత, పనితీరు అభినందనీయమని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం చంద్రశేఖర్, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, రమేష్, పివో రమేష్, నూతనంగా పదవి బాధ్యత చేపట్టిన ఏరియా ఇంజనీర్ రాజాజి, అధికారులు పైడిశ్వర్, సురేష్, వేణు, వీరారెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు బి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వే నంబర్ 75లోనీ ఖరీజు ఖాతా భూమి రిజిస్ట్రేషన్

**-గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు..**

భీమిని జూన్ 8 మనం న్యూస్ : భీమిని మండలం కేస్లాపూర్ గ్రామం కేసులాపూర్ శివారు లోని 75 సర్వే నెంబర్ లో ఆరు ఎకరాల 18 భూమి ఖస్రా కాలేజ్ ఖాతా చూపిస్తుండగా ధరణిలో మాత్రం పట్టా భూమిగా చూపుతోంది. సర్వే నంబర్ లోని భూమిని గత ఎనిమిది రోజుల క్రితం రిజిస్ట్రేషన్ జరిగినట్లు సర్పంచ్ సతీష్ ఆరోపిస్తున్నాడు. గతంలో ఈ భూమిని సాదా బైనవపై నేను నాగపురి భూమక్క వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కార్యాలయానికి వెళ్తే ఇది ఖరీజు ఖాతా భూమి రిజిస్ట్రేషన్ కాదని చెప్పిన రెవెన్యూ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా వారం రోజుల క్రితం రిజిస్ట్రేషన్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఒక ప్రకటనలో అన్నారు. అప్పుడు కాలేజీ కాక గా ఉన్న భూమి ఇప్పుడు పట్టాగా ఎలా మారిందో రెవెన్యూ అధికారులు చెప్పాలని దీనిపై జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మీ రిజిస్ట్రేషన్ పై రెవెన్యూ ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## చీకురాయిలో షీ టీమ్ అవగాహన సదస్సు



పెద్దపల్లి టౌన్, జూన్ 8 (మన న్యూస్) రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో గ్రామసభ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, విద్యార్థులకు భద్రతా అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, బాలల రక్షణ, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ అంశాలపై వివరించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్ ప్రతిరోజూ బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, కళాశాలల పరిసరాలు వంటి జనసమ్మర్ద ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. మహిళలు లేదా విద్యార్థులు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా 6303923700 నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అలాగే సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్ల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటి ఉచ్చుల్లో పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వాలని కోరారు.మహిళలు ప్రమాద పరిస్థితులు లేదా బెదిరింపులను ఎదుర్కొంటే వెంటనే 100 లేదా 112 అత్యవసర సేవల నంబర్లను సంప్రదించాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు సదస్సుపై సానుకూలంగా స్పందించి, మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను అభినందించారు.

## బాయిలర్ భద్రతపై అవగాహనా






గోదావరిఖని, జూన్ 08 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షిత బాయిలర్ కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఆర్ఎఫ్సిఎల్ పరిశ్రమ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వ బాయిలర్ల శాఖ బాయిలర్ భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ బాయిలర్ల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ యు భీమారావు, రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారాపు సత్యనారాయణ, ఆర్ఎఫ్సిఎల్ జిఎం (ఓడిఎం) ఎం ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ... బాయిలర్ భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. నివారణ నిర్వహణ, ఆవర్తన తనిఖీలు, పారిశ్రామిక ప్రమాదాలను నివారించడంలో బాయిలర్ ఆపరేటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అనంతరం బాయిలర్ సురక్షిత నిర్వహణ, ప్రమాద నివారణ, అత్యవసర ప్రతిస్పందన చర్యలు, మరమ్మత్తుల్లో ఉత్తమ పద్ధతులపై సాంకేతిక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాయిలర్ ఆపరేటర్లు, ఇంజనీర్లు, హెచ్ఓడిలు, సెక్షన్ ఇన్చార్జ్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లల ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలి



మంచిర్యాల అర్బన్, జూన్ 8 (మనం న్యూస్) : టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదేశాల మేరకు సంఘం ప్రతినిధులు సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజావాణిలో 18 ఫిర్యాదులు స్వీకరించిన సిపి

గోదావరిఖని, జూన్ 08 (మనం న్యూస్): రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో పోలీస్ కమీషనర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మధ్యవర్తుల ప్రమేయం లేదా పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని, వారి సమస్యలు చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు. ప్రజలకు మరింత చేరువై, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, పారదర్శకమైన సేవలను అందించడమే రామగుండం పోలీస్ కమీషనరేట్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అంశాలకు సంబంధించిన మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు.

## వినూత్నంగా 'బడిబాట' చేపట్టిన దుబ్బపల్లి ప్రాథమిక పాఠశాల

నెన్నెల, జూన్ 8 (మనం న్యూస్): నెన్నెల మండలంలోని దుబ్బపల్లి (బీ) ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'బడిబాట' కార్యక్రమం వినూత్నంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమాదేవి మరియు విద్యార్థులు కలిసి సరికొత్త పద్ధతిలో ప్రచారాన్ని నిర్వహించారు. ఆటోలో మైక్ ఏర్పాటు చేసి, గ్రామంలోని వీధుల గుండా ప్రచారం చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఈ ప్రచారంలో భాగంగా పాఠశాల ప్రత్యేకతలు, అందుతున్న విద్యా ప్రమాణాల గురించి గ్రామస్తులకు వివరించారు. అంతేకాకుండా, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.



## వానాకాలం వ్యవసాయ సాగుకు ముందస్తు కార్యచరణ

### సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల,జూన్ 8 (మనం ప్రతినిధి) : రాబోయే వానాకాలం వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ అధికారులు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గత 5-6 సంవత్సరాలతో పోలిస్తే సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఎల్-నినో ప్రభావం కారణంగా వాతావరణంలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పంటల వైవిధ్యీకరణ, మిశ్రమ, స్వల్పకాలిక పంటల సాగు, వంటి ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించేలా అవగాహన కల్పించాలని, విత్తనాలు వేసే ముందు కనీసం 3 నుండి 4 రోజుల పాటు వర్షాలు కురిసి, భూమిలో ఒకటి నుండి ఒకటిన్నర అడుగుల లోతు వరకు తగిన తేమ ఉన్న తర్వాతే విత్తనాలు విత్తాలని రైతులకు సూచనలు అందించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని, పంట అవశేషాలను పొలాలలో తగలబెట్టే చర్యలను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడం, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా నేలలో సారం తగ్గిపోవడం వంటి అనేక నష్టాలు కలుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పొలాలలో పంట అవశేషాలను తగలబెట్టే రైతులపై గ్రామపంచాయతీల ద్వారా 2 వేల 500 రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని, జరిమానా చెల్లించని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానికి టోకెన్ల జారీని నిలిపివేసే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు 08 రకాల సన్న ధాన్యం సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. రసాయన వ్యవసాయం నుండి సహజ, సేంద్రియ వ్యవసాయానికి రైతులను మళ్లించే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 క్లస్టర్లలో ప్రతి క్లస్టర్‌కు 125 మంది రైతులకు సహజ వ్యవసాయంపై శిక్షణ అందించి, దశల వారీగా సహజ వ్యవసాయ విధానాల వైపు మళ్లించాలని, నానో యూరియా వినియోగం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే 10 రోజుల పాటు వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా గ్రామాల వారీగా పర్యటించి రైతులతో సమావేశాలు నిర్వహించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులు, పంటల ఎంపిక, నీటి వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో రైతు నమోదు కార్యక్రమ నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టి, గ్రామ పర్యటనల అనంతరం నివేదికలను సమర్పించాలని తెలిపారు. వానాకాలం సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మోహన్‌రావుపేట గ్రామసభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

కోరుట్ల జూన్ 8 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ గ్రామసభల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో నేరుగా మమేకమై ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మోహన్‌రావుపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతా ప్రచారం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. అదేవిధంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొంటూ గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు




అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్ నంబర్లు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని , ఫేక్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై వేధింపుల నివారణ, ప్రజా ఆస్తుల పరిరక్షణ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు వారి గ్రామం లో గల వరి కొయ్యలు (జుఝుఎఎ రేబఎఠ్రీవ) కాల్చకూడదని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అధికారి భాస్కర్ రెడ్డి, కోరుట్ల ఇన్చార్జి జ× డీ.సురేష్ బాబు, కోరుట్ల మండల తాహసిల్దార్ కృష్ణ చైతన్య ,మండల పంచాయతీ రాజ్ ఆఫీసర్ రాజశేఖర్, ఎస్ఐలు చిరంజీవి, రామచంద్రం, శ్రీధర్ రెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి, మోహన్ రావు పేట గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక, ఉప సర్పంచ్ వెంకటేష్, గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ మెడలో 25 గ్రాముల బంగారంను కాజేసిన లేడీ కిలాడిని 24 గంటల్లో పట్టుకున్న కోరుట్ల పోలీసులు

కోరుట్ల జూన్ 8 (మనం న్యూస్) : ఓ వృద్ధురాలి నుండి బంగారం కాజేసిన మహిళను 24 గంటల్లో పట్టుకుని మరొకరు ఇలాంటి ఘటనలకు పాల్పడకుండా వ్యవహరించిన పోలీసుల తీరును కోరుట్ల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పేరులోనే కాదు డ్యూటీలోనూ చిరంజీవి లాగా వ్యవహరించి అనేక కేసుల్లో ఉన్నతాధికారుల ఆదేశానుసారం చురుకుగా వ్యవహరించి శాంతిభద్రతలను కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్నాడని కోరుట్ల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కేసు పూర్వపరాలు మీడియాతో వెల్లడించారు. గత రెండు రోజుల క్రితం 6 జూన్ 2026 మధ్యాహ్నం కోరుట్ల బస్టాండ్ లో రాయికల్ వెళ్లడానికి బస్సు గురించి ఎదురుచూస్తున్న కోటే గంగు, 70 సంవత్సరాలు వల్లంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలితో పరిచయం పెంచుకొని నీకు మోకాళ్ళ నొప్పులు ఉన్నాయి నాకు తెలిసిన డాక్టర్ ఉన్నాడని నమ్మించి వృద్ధ మహిళలను ఆటోలో కోరుట్లలోని నంది చౌరస్తా కమాన్ దగ్గరికి తీసుకుని వచ్చి ఒక బిల్డింగ్ చూపించి ఇందులో డాక్టర్ ఉంటాడని నీకు ఇ ఈ తీయాల్సి ఉంటుంది కాబట్టి మెడలో వస్తువులు ఉండకూడదని ముసలావిడ మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసును తీసుకొని ఆమెను ఒకచోట కూర్చోబెట్టి కూరగాయలు కొనుక్కొని వస్తానని నమ్మించి బంగారు గొలుసుతోటి కూడా ఇచ్చిన మహిళ తిరిగి రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన ముసలావిడ అదే రోజు రాత్రి కోరుట్ల ఎస్ఐ ఎం చిరంజీవిని ఆశ్రయించగా కేసు నమోదు చేసిన ఎస్ఐ చిరంజీవి వెంటనే తన సిబ్బంది తో రంగంలోకి దిగి బస్టాండ్, నంది చౌరస్తా కమాన్ ఏరియాలో అమర్చిన సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్సై చిరంజీవి వృద్ధ మహిళ ద్వారా నేరస్తురాలి వివరాలు సేకరించి, కేడి లేడీ ని 8 జూన్.2026 సోమవారం ఉదయం కోరుట్ల బస్టాండ్ లో ఆ మహిళను గుర్తించి ఆమెను అదుపులోనికి తీసుకొని విచారించగా సదరూ మహిళ దండ్ల లావణ్య, భర్త రాజు 45 సం లు, గ్రామం మోకానిపల్లె, నవీపేట మండలం నిజామాబాద్ జిల్లాకు చెందినది గతంలో ఈ మహిళ పైన ఇదే రకమైన ప్రవృత్తితో వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయి ఏడాది పాటు జైలు జీవితం గడిపి



బయటకు వచ్చిన తర్వాత మళ్లీ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని జూన్ 6. 2026 రోజున వృద్ధ మహిళను మోసగించి ఎత్తుకెళ్లిన బంగారాన్ని అదే రోజు సాయంత్రం ఆకుల ప్రసాద్,నిజాంబాద్ అను స్వర్ణకారునికి విక్రయించగా వచ్చిన రెండు లక్షల 50 వేల రూపాయల నుండి కొంత ఖర్చు చేసుకోగా సోమవారం మళ్లీ దొంగతనం చేయడానికి కోరుట్ల వచ్చిన ఆ మహిళ వద్ద నుండి రెండు లక్షల మూడువేల రూపాయలు అలాగే దొంగ సొత్తు కొన్న ఆకుల ప్రసాద్ వద్ద నుండి బంగారు గొలుసును స్వాధీనం చేసుకోవడం చేసుకున్నారు. ఇట్టి కేసులో దొంగ బంగారం కొన్నందుకు గాను ఆకుల ప్రసాద్ అనే బంగారం షాపు యజమాని వద్ద నుండి అట్టి బంగారాన్ని రికవరీ చేసి, అతనిని కూడా కేసులో ఇన్వాల్వ్ చేసి రిమాండ్ కు తరలించారు. కావున ఎవరైనా గుర్తుతెలియని మహిళ పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటి వారి పైన అనుమానం వచ్చిన వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని అలాగే దొంగ సొత్తుకొని అటు నగదు, బంగారం కోల్పో వలసి వచ్చిన స్వర్ణకారులు ఎవరు కూడా దొంగ సొత్తు కొని నష్టపోవద్దని ప్రజలకు సూచించారు.

కేసు నమోదు అయిన వెంటనే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఏ రాములు డిఎస్పీ మెట్పల్లి పర్యవేక్షణలో సీఐ లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఎస్సై ఎం చిరంజీవి సిబ్బంది ఎఎస్ఐ రాజశ్రీ,, హెడ్ కానిస్టేబుల్ లింబాద్రి, కానిస్టేబుల్ కిరణ్, రాజ్ కిరణ్, లు లేడీ కిలాడీని పట్టుకోవడంలో విశేష కృషి చేసినందున ఎస్పి శ్రీ అశోక్ కుమార్ వీరిని అభినందించారు.



కరీంనగర్ జూన్ 8 మనం బ్యూరో : నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ శ్రీరామ్ బాధ్యతలు స్వీకరించి సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను మరియాపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి




రాజన్న సిరిసిల్ల,జూన్ 8(మనం ప్రతినిధి ):రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించని సదరు కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అలాగే అతని బిల్లులను నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన పత్రికా ముఖంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. వేములవాడ కమాన్ పరిసర ప్రాంతమైన జగిత్యాల – కొండగట్టు చౌరస్తా నుండి బైపాస్ రోడ్డు, మున్నూరు కాపు సత్రం భవనం వైపు వెళ్లే మార్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనుల కోసం కాంట్రాక్టర్ రోడ్డు మధ్యలో తవ్వకాలు జరిపి, పనులు పూర్తయిన తర్వాత తిరిగి అందులో పోయాల్సిన మొరాన్ని మాయం చేశారని ఆరోపించారు.నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా గాలికొదిలేసి, తూతూమంత్రంగా కేవలం కంకర డస్టు మాత్రమే పోసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. దీనివల్ల ఆ ప్రాంతమంతా విపరీతమైన దుమ్ము, ధూళి గాలిలో రేగుతూ ప్రయాణికులు, వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి**

ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, రోడ్లు భవనాల శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సదరు కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుని, బిల్లులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. రోడ్డు మధ్యలో తిరిగి మొరం (మట్టి) పోసి, సరైన నాణ్యతా ప్రమాణాలతో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డును పునర్నిర్మించాలని సిపిఎం పార్టీ తరపున గురిజాల శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

కరీంనగర్ జూన్ 8(మనం న్యూస్)..కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి , తోట అనిల్ , ఎన్నం లక్ష్మీ ప్రకాష్ , కర్రె పద్మ లు సోమవారం రోజున ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ఈనెల 15న ప్రారంభమవుతాయని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నగరంలోని అన్ని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధానంగా త్రాగునీరు , మరుగుదొడ్ల నిర్వహణ , విద్యుదీకరణ , తరగతి గదిలో మరమ్మత్తులపై , మధ్యాహ్న భోజన కిచెన్ షెడ్లు, రక్షణ గోడలు తదితర విషయాలపై అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా పాఠశాల ఆవరణలో భారీ వృక్షాల వల్ల



ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని , రాబోయే వర్షాకాలం , ఈదురు గాలులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ వృక్షాలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. “కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై అధికారులు, విద్యాశాఖ వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు బిజెపి కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్రె పద్మ , బండ రమణారెడ్డి , తోట అనిల్ లు విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్ ఆదేశంతో కదిలిన పంచాయతీ

జైపూర్, జూన్ 8 (మనం న్యూస్): జైపూర్ మండల పరిధిలోని ఇందారం గ్రామపంచాయతీ 50వ సర్వే నంబరులో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వేసిన అక్రమ లేఅవుట్‌పై సోమవారం అధికారులు చర్యలు చేపట్టారు.‘ప్రజావాణి’లో కలెక్టర్ కుమార్ దీపక్‌కు అందిన ఫిర్యాదు మేరకు.. ఆయన ఆదేశాలు, డీపీఓ సూచనలతో సోమవారం పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ సిబ్బందితో కలిసి వెంచర్‌లోని హద్దురాళ్లను తొలగించారు.తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 114 ప్రకారం నియమ నిబంధనలు పాటించనందున, చట్టప్రకారం 15 రోజుల ముందే నోటీసులు ఇచ్చి ఈ చర్యలు తీసుకున్నట్లు కార్యదర్శి తెలిపారు. ప్రజలెవరూ ఇలాంటి అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొని మోసపోవద్దని, గ్రామంలో ఎక్కడైనా సరే అనుమతులు లేని లేఅవుట్లు ఉంటే కచ్చితంగా తొలగిస్తామని ఆయన హెచ్చరించారు.

## బడిబాట" గీతం ఆవిష్కరణ



కరీంనగర్ జూన్ 8 (మనం బ్యూరో)...జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి చిన్నారి పాఠశాల బాట పట్టాలని, ప్రతి గ్రామం విద్యా వికాసానికి నిలయంగా మారాలని సంకల్పంతో రూపొందించిన "బడిబాట" ప్రచార గీతాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. అశ్విని తనాజీ వాకడే పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి గీతాన్ని కలెక్టర్ కి సమర్పించారు. ఈ గీతం కేవలం ఒక పాట కాదు; ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే ఒక విద్యా ఉద్యమం. ప్రతి బాలబాలికను బడిలో చేర్పించి, నాణ్యమైన విద్య అందించాలనే సందేశాన్ని ఈ గీతం హృదయాలకు చేరవేస్తుంది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా అశోక్ రెడ్డి , శ్రీనివాస్ వ్యవహరించారు. జడ్పీహెచ్ఎస్ ఒద్యారం పాఠశాలకు చెందిన పదవీ విరమణ పొందిన మాజీ మండల విద్యాధికారి శవెనుగు ప్రభాకర్ రావు కె.బి. శర్మ గరచయిత వెంకటేశ్వర్లు కృషితో ఈ గీతం రూపొందించబడింది. "ప్రతి ఇంటి నుండి ఒక అడుగు బడివైపు... ప్రతి గ్రామం నుండి ఒక అడుగు విద్యావైపు..." అనే సందేశంతో రూపొందిన ఈ గీతం జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమానికి స్ఫూర్తినిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడంలో కీలక పాత్ర పోషించనుంది. "విద్యే శక్తి... విద్యే భవిష్యత్తు... బడిబాటే ఆ భవిష్యత్తుకు బంగారు బాట" అనే సందేశంతో జిల్లాలోని తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి, తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది.

## మానసిక వికలాంగులపై అవగాహన సదస్సు

జైపూర్, జూన్ 8 (మనం న్యూస్): మానసిక వికలాంగులను సమాజంలో భాగస్వాములను చేసి, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన "ఈవినింగ్ గ్యాదరింగ్ అండ్ కమ్యూనిటీ పార్టిసిపేషన్" అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల సమాజం సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, వారి ఎదుగుదలకు తోడ్పాటునందించాలని కోరారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్‌లను టేకుమట్ల మాజీ సర్పంచ్ గోనె నర్సయ్య దంపతులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలల కుదింపు వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి




జగిత్యాల జూన్ 8( మనం ప్రతినిధి) : తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను 27 వేల నుంచి 4 వేలకు కుదిస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా హాజరై శంతన్ మాట్లాడారు. "అధికారంలోకి వస్తే ఒక్క పాఠశాలను కూడా మూసివేయమని, బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, ఇప్పుడు ఈ తిరోగమన విధానం సరికాదని శంతన్ విమర్శించారు. విద్యార్థుల సంఖ్య తగ్గడానికి కారణాలు అధ్యయనం చేయకుండా పాఠశాలలు మూసివేస్తే ప్రభుత్వ విద్యారంగం కనుమరుగై ప్రైవేటీకరణ పెరుగుతుందని, పేద విద్యార్థులకు విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుగుణంగా ఉందని ఆరోపించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు యం.రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్‌లో 15% నిధులు కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టాలని, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలల ఏర్పాటు విరమించుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి బి.శ్యామ్ మాట్లాడుతూ పిఆర్‌సి 40 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, 6 డిఏలు విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, 317 బాధితులను సొంత జిల్లాలకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి మాట్లాడుతూ కామన్ రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. పెండింగులో ఉన్న 6 డి ఏ లను విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని, 317 బాధితులను సొంత జిల్లాలకు పంపాలని రామ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జి.సంతోష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగాఇ౹ఎ పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక వార్డు సభలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ జూన్ 8 (మనం న్యూస్)...కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక వార్డు సభలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను మరింత చేరువ చేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడం లక్ష్యంగా ఈ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత పథకాలు తదితర సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు, వినతులు మరియు సమస్యలను అధికారులు ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్న మేయర్, ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటి పరిష్కారానికి నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలు తమ సమస్యలను, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గత పాలకులు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి త్వరలోనే ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, మెరుగైన పర్యావరణాన్ని అందించగలమన్నారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, వినతిపత్రాలను సమర్పించారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

కరీంనగర్ జూన్ 8 (మనం న్యూస్)..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి విమర్శించారు. సోమవారం రోజున ముకుంద లాల్ మిస్టర్ భవన్లో తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరానికి ఎకరానికి 15వేలు రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 12, వేలు ఇస్తామని ప్రకటించి కూడా ప్రతి సీజన్లో రైతులు అకౌంట్లో జమ చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని, గత రబీ సీజన్ రైతు భరోసా నిధులు కేవలం ఎకరా, రెండెకరాల వరకే జమ చేశారని మిగతా డబ్బులు మే నెల చివర్లోగా జమ చేస్తామని ప్రకటించినప్పటికీ ఆచరణలో రైతుల అకౌంట్లో నిధులు జమ చేయలేదన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు ఇవ్వాలన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా నిధులు అందక పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నార న్నారు. జిల్లాలో వ్యవసాయ ప్రణాళిక శాస్త్రీయంగా లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిఏపి మార్కెట్లో దొరకడం లేదన్నారు.ఎరువులు పురుగుమందులు విత్తనాలు రైతులకు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని ముఖ్యంగా రైతాంగాన్ని నష్టపరిచే విధానాలు కొనసాగిస్తుందన్నారు. కరోనా కష్ట కాలంలో కేంద్ర బిజెపి తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు రైతులు ఐక్య సమరశీల పోరాటం నిర్వహిస్తే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి నల్ల చట్టాలు రద్దు చేసిందని గుర్తు చేశారు. ఆ సందర్భంగా రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చి నేటికీ హామీలు అమలు చేయలేదన్నారు. ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. అవే నల్ల చట్టాలను మళ్లీ దొడ్డి దారిన తెస్తున్నారన్నారు. రైతులకు ఎలాంటి ఉపయోగం లేని విత్తన చట్టాన్ని తెచ్చారని,ఇది పూర్తిగా కార్పొరేట్లకు బహుళ జాతి సంస్థలకు ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టంతో రైతాంగం పై మరింత ఆర్థిక భారంపడే విధంగా ఉందన్నారు. రైతులకు ఉచిత కరెంటు అందకుండా చేసే కుట్రలో భాగమేనన్నారు. సబ్సిడీలు ఎత్తివేసే ప్రమాదం ఉందన్నారు. యుద్ధాల వల్ల రైతాంగానికి ప్రత్యక్ష నష్టాలు




చవిచూస్తున్నారన్నారు. 2014 ఎన్నికలకు ముందు బిజెపి మోడీ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని, అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు కల్పిస్తామని, రైతుకు రెట్టింపు ఆదాయాన్ని ఇస్తామని హామీ ఇచ్చిందని, నేటికి హామీలు కలగానే మిగిలాయని, పైగా రైతు నడ్డి విరిచే విధంగా చట్టాలు తెస్తున్నారు అన్నారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు కల్పించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సన్నా చిన్నకారూ రైతులకు ఎరువులు పురుగుమందులు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి సరిపడా యూరియా అందించాలన్నారు. రైతులకు ఉపయోగం లేని, ఇబ్బందులకు గురి చేసే కిసాన్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూభారతి లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల రైతాంగ రుణాలు మాఫీ చేసి వ్యవసాయానికి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు 18 శాతం రుణాలు రైతులకు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఆరు శాతం మాత్రమే రుణాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ పాలనలో ప్రొఫెసర్ జయతి గోష్ కమిషన్ వేసిందని గుర్తు చేశారు. కమిషన్ సిఫార్సులు అమలు చేయకుండా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేశాయన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉన్న సాదా బైనామాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ రైతులకు అనుకూలంగా మార్చాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి, గుర్తింపు కార్డులు ఇచ్చి కౌలు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గ్రామ గ్రామాన కమిటీలు వేసి రైతులను చైతన్యం చేసి రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, జిల్లా కోశాధికారి బాసిర సంపత్ రావు, సహాయ కార్యదర్శులు

చెల్పూరి రాములు, శీలం అశోక్, జనూతుల జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, కమిటీ సభ్యులు స్వప్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదుల స్వీకరణ

రాజన్న సిరిసిల్ల, జూన్ 8(మనం ప్రతినిధి ):ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 26 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఆయన ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి, బాధితుల సమస్యలను చట్టపరంగా, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, వారి సమస్యలను పరిష్కరించే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, చట్ట



ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్ లో పొందుపరుస్తున్నామని, అవి ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందిస్తున్నామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు వీలవుతుందని ఎస్పీ మహేష్ బి.గిత్ పేర్కొన్నారు.

# ధాన్యం సేకరణపై సీఎం రేవంత్, ఎమ్మెల్యే సత్యంకు కృతజ్ఞతలు



మల్యాల, జూన్ 08,( మనం న్యూస్): మల్యాల, కొడిమ్యాల మండలాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ వారు మాట్లాడుతూ ధాన్యం సేకరణలో కొంత ఆలస్యమైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే సత్యం ప్రత్యేక పర్యవేక్షణ వల్ల వేగంగా సేకరణ పూర్తి కావడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో కంటే అధికంగా ధాన్యం దిగుబడి వచ్చినప్పటికీ, అనుకున్న సమయానికంటే ముందే సేకరణ చేయడం ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొండూరు రాజేష్ ,డైరెక్టర్లు జలంధర్, స్వామి రెడ్డి ,శేఖర్ రెడ్డి ,కొలకాని మారుతి, విద్యాసాగర్, మల్యాల సర్పంచు బొట్ల జయప్రద , రవీందర్, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఎన్ రావు పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం...




కరీంనగర్, జూన్ 8,(మనం బ్యూరో)....డాక్టర్ బి.ఎన్ రావు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి చేయడానికి ప్రేరేపించిన మర్రి మహేష్ రెడ్డి వన్ హాస్పిటల్ ఓనర్ పై చట్టపరమైన చర్యలు ఉంటాయని రాష్ట్ర అధక్షులు డాక్టర్ పి కిషన్ అన్నారు. సోమవారం నగరంలోని ఐఎంఏ హాలులో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత గురువారం మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో పదిమంది దుండగులు డాక్టర్ బి.ఎన్ రావు పై దుర్భాషలాడుతూ బెదిరించారని వారి పైన కూడా మల్యాల పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు డా. పి. కిషన్ మార్గదర్శకత్వంలో, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, రోగులు మరియు ఆసుపత్రి ప్రాంగణాల భద్రత కోసం ఐఎంఏ కరీంనగర్ యాక్షన్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిందన్నారు. నాన్ డాక్టర్స్ డైరెక్టర్ యాక్షన్ ఫోర్స్ ని ఏర్పాటు చేసి డాక్టర్ వృత్తికి అవమానం చేస్తున్నారని వారికి ఐఎంఏ కమిటీ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

ఐఎంఏ కరీంనగర్ అధ్యక్షురాలు డా. ఆకుల శైలజ , కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ని కలిసి, వైద్య వర్గాలు మరియు పోలీస్ శాఖ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ సమావేశానికి ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. పి. కిషన్ నాయకత్వం వహించారు. ఈ ప్రతినిధి బృందంలో డా. బి.ఎన్. రావు (మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు), డా. కె. అరుణ్ (తానా రాష్ట్ర అధ్యక్షులు), డా. ఎ. నరేష్ (తానా కరీంనగర్ అధ్యక్షులు) మరియు డా. వి. నీలిమ (కోశాధికారి, ఐఎంఏ. కరీంనగర్) పాల్గొన్నారు.